




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అన్నమయ్య

శనివారం | 18 అక్టోబర్ 2025

పేజీలు 8


# పొంచి ఉన్న ప్రమాదం




- జన ఆవాసాల మధ్యే టపాసుల విక్రయాలు
- కోట్లలో బిజినెస్.. భద్రతా చర్యలు నామమాత్రమే..
- తెల్లకాగితంపై బాణాసంచా ధరలు
- లైట్ తీసుకుంటున్న అధికారులు

ప్రభుత్వ ఆదాయానికి గండి

## ❁ మోసపోతున్న టపాసుల కొనుగోలుదారులు


**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** దీపావళి పండుగ అంటే అందరికీ ఎంతో ఇష్టం. ముఖ్యంగా పిల్లలకు ప్రీతి పాత్రం. పండుగ వేళ బాణ సంచా కాల్చాల్సిందేనని పట్టుబడుతారు. చిన్నారులు బాణాసంచా కాలుస్తున్న సమయంలో వారి ముఖాలు ఆనందంతో వెలిగిపోతుంటాయి. చిన్నారులే కాదు, పెద్దలు కూడా బాణసంచా కాలుస్తూ మురిసి పోతారు. ఈ బలహీనతను టపాసుల వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. దీపావళి పండగ సమీపిస్తుండడంతో అన్నమయ్య జిల్లాలోని వ్యాపారులు తమిళనాడులోని శివకాశినుంచి భారీగా బాణసంచా కొనుగోలు చేసి గోడౌన్లలో నిల్వ చేసినట్లు సమాచారం. తమకు ఇష్టమొచ్చినట్లు ధరలు పెట్టి సామాన్య ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నా అడిగేవారు లేరు. ఇక ముఖ్యంగా అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజక వర్గంలోని చిన్నమండెం మండలంలో కడప – బెంగళూరు జాతీయ రహదారిపైనే గత కొన్ని సంవత్సరాలుగా సాయి గణేష్ టపాసుల దుకాణాన్ని నడపుతున్నారు. ఈ దుకాణం రాయలసీమ జిల్లాల్లో అత్యంత పెద్దది. ఈ సాయి గణేష్ టపాసుల దుకాణం నుంచి రాయలసీమలోని అన్ని జిల్లాలకు టపాసులను సరఫరా చేస్తారు. అంతే కాకుండా దీపావళి పండుగ ముందర మూడు రోజుల పాటు నిర్వహించే టపాసుల దుకాణాలకు కూడా ఈ సాయి గణేష్ టపాసుల దుకాణం నుంచి టపాసులు వెళ్తుంటాయి. దీపావళి పండుగ వచ్చిదంటే ఈ దుకాణం కొనుగోలు దారులతో రాత్రింబవళ్లు కిక్కిరసిపోతుంది. ఈ దుకాణదారుడు తెల్ల కాగితంపై ఇష్టంవచ్చినట్లు రేట్లు వేసి ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఈ దుకాణంలో జరుగుతున్న దోపిడీ గురించి ఫిర్యాదులు చేసినా, వార్త పత్రికల్లో కథనాలు వచ్చినా అధికారులు ఎవ్వరు పట్టించుకోరని పలువురు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.

**జాతీయ రహదారిపైనే టపాసుల దుకాణం...**

రాయచోటి నియోజక వర్గం చిన్నమండెంలో జాతీయ రహదారిపైనే జనావాసాల మధ్యనే సాయి గణేష్ టపాసుల దుకాణాన్ని నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ

మిగతా 2లో





# నరేంద్ర మోడీ శ్రీశైలం పర్యటన అద్భుతం

-ఆలయ ప్రాంగణంలో స్వాగతం పలికిన చైర్మన్ పోతుగుంట

-మోడీ రాకతో శ్రీశైలం శోభ మరింత పెరిగింది,,,

-శ్రీశైలం మల్లన్న ఆశీస్సులతో దేశం ప్రపంచంలోనే నెంబర్ వన్ కావాలి

-శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ పోతుకుంట రమేష్ నాయుడు,,

**రాజంపేట, మేజర్ న్యూస్:** ఈనెల 16వ తారీఖున శ్రీశైల క్షేత్రానికి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల



దర్శనార్థం శ్రీశైల క్షేత్రానికి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విచ్చేసిన సందర్భం అద్భుతం అని,మోడీ పర్యటన తో శ్రీశైలం క్షేత్ర శోభ మరింత పెరిగిందని ఆలయ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు తెలియజేశారు.నరేంద్ర మోడీకి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

మిగతా 2లో

# "కాయ్ రాజా కాయ్ సబ్ రిజిస్ట్రార్ కాయ్.."

- అవినీతికి నిలయంగా మారిన.. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం.!
- పైసలే పరమావధిగా ఇక్కడ వసూల్ ఆపై పనులు..
- డాక్యుమెంట్ రైటర్లు, బ్రోకర్ల ద్వారా వసూళ్లకు పాల్పడుతున్న వైనం..
- ఇక్కడ స్టాంప్ రైటర్లదే రాజ్యం.. వారు ఆడిందే ఆట పాడిందే పాట..
- స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులను సైతం పట్టించుకోని అధికారులు..ఇబ్బందుల్లో ప్రజలు..

2లో




త్వరలో "పైసా కొట్టు ఫింగర్ పెట్టు" అనే కథనంతో మీ ముందుకు నేటి దినపత్రిక సూర్య..

## బోలో శంకర్ ఆధ్వర్యంలో తల్లి కొడుకుకు అన్నదానం





**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలం స్థానిక ధర్మాపురంలో బోలా శంకర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఈరోజు చీనాకుల తిరుపాలమ్మ కుమారుడు శంకరయ్య కు బోలాశంకర్ సేవా సమితి ఆధ్వర్యంలో మండల సుబ్రహ్మణ్యం కుమారుడు కీర్తిశేషులు మండల ప్రతాప్ జన్మదినం సందర్భంగా వృద్ధులైన నిరుపేదలకు ఒక నెల రోజులు రెండు పూటల భోజన వసతిని కల్పించడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు దాతలు సహకరిస్తే మేము చేస్తాము. ఈ నెల రోజులు బోలాశంకర్ సేవా సమితి కమిటీ సభ్యుల ద్వారా వారికి రోజు భోజనం ఏర్పాటు చేస్తారు. ఇటువంటి కార్యక్రమాలు ఎవరైనా చేయదలుచుకుంటే మా బోలాశంకర్ సేవా సమితిని సంప్రదించవలసిందిగా కోరుతున్నాం. మా నెంబరు 9885372959 ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బోలా శంకర్ సేవా సమితి అధ్యక్షులు మండల నాగేంద్ర, సి రమేష్, బైసాని కిరణ్ కుమార్, వాస బాబు, భాస్కర్, ఉత్తరాది శివకుమార్ పోలశెట్టి రాజేశ్వరమ్మ,నాగరాజా, ఇ నమాల చైతన్య, శంకర మొదలగువారు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ శ్రీశైలం పర్యటన అద్భుతం

(మొదటి పేజీ తరువాయి)స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితోకలిసి వారికి పోతుగుంట స్వాగతం పలకడం జరిగింది. అనంతరం వారు స్వామివారిలను అమ్మవార్లను ప్రత్యేక అభిషేకం కుంకుమార్చన వేద పండితుల ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అనంతరం వారు శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. అత్యంత ప్రతిష్టాత్మకంగా శ్రీశైలం క్షేత్రం ఎంతో శోభాయమానంగా నరేంద్ర మోడీ కి ఘనస్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీశైలం ధర్మకర్తల మండలి చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి మొట్టమొదటిసారిగా జ్యోతిర్లింగము శక్తిపీఠము ఒకే చోట ఉన్న క్షేత్రము మరియు నిత్యము చండీ హోమం జరిగే క్షేత్రము భూమండలానికి నాభి స్థానంలో ఉన్నటువంటి క్షేత్రము అయిన శ్రీశైల క్షేత్రానికి నరేంద్ర మోడీ రాకతో మరింత ప్రాచుర్యంలోకి వస్తుందని, రాబోయే రోజుల్లో మరింతగా ఈ ప్రాంతం అభివృద్ధి చెంది భక్తులకు ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించబోతున్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. సనాతన ధర్మానికి భారతదేశ భవిష్యత్తుకు మార్గదర్శకుడిగా అవతరించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనతో శ్రీశైలం మహా క్షేత్రం కాబోతుందని, ప్రపంచ పటంలో శ్రీశైలం క్షేత్రానికి ప్రత్యేక గుర్తింపు రాబోతుందని ఆయన తెలియజేశారు.

## పందులు బెడద నుంచి రైతులను కాపాడండి

**సుండుపల్లి మేజర్ న్యూస్:** టి సుండుపల్లి మండల లోని వివిధ ప్రాంతాలు చెరువుల క్రింద గుంటల క్రిందమరియు అధికంగా పించా ప్రాజెక్టు కింద కష్టపడి రైతులు వరి సాగు చేసినారు చీడ పీడల నుండి పంటను రక్షణ కల్పించి సకాలంలో వరి పంటను కాపాడుకున్నారు చివరగా నూరుపూడి దశలో ఉన్న వరి పంటను మరియు వేరుశనగ ఇతర పంటలపై అడవిపందులను మండల మండలాగా వచ్చి తినిన కొద్ది శాతం అయితే త్రొక్కిపాడు చేసిన శాతం ఎక్కువగా ఉంది సోలార్లు కూడా లెక్కచేయకుండా పంట పొలాల్లో వచ్చి భారీగా నష్టం చేస్తున్నాయి గత 20 సంవత్సరాల కిందట పందుల శాతం తక్కువగా ఉండేది ఇప్పుడు రెట్టింపు శాతం అభివృద్ధి అయినాయి ఎక్కడ చూసినా వాటి శాతం ఎక్కువైపోయినాయి రాత్రిపూటపంట పొలాల మీద పడి భారీగా పంటలను నాశనం చేస్తున్నాయి వాటి భయానికి రైతులు ఏమి చేయాలో అర్థం కాక సతమత అవుతున్నారు ఇకనైనా అధికారులు రైతుల బాధను అర్థం చేసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోయి ఏదో విధంగా అడవి దగ్గరగా సోలార్ సిస్టం ఏర్పాటు చేసి అన్నంపెట్టె అన్నదాతను ఆదుకోవాలని కోరుకుంటున్నాను ఆదుకోకపోతే చాలా ఇబ్బంది పడాల్సి ఉంది రైతుల బాధను అర్థం చేసుకొని అటవీ అధికారులు ఎలా చేస్తే పందులు బెడద నుంచి రైతులను కాపాడాలని కోరారు.



## పొంచి ఉన్న ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)నిబంధనల ప్రకారం నివాస గృహాలకు, దుకాణాలకు వంద మీటర్ల దూరంలో టపాసుల దుకాణాన్ని ఏర్పాటు చేయాలి. కానీ చిన్నమండెంలో మాత్రం జాతీయ రహదారిపైనే జనావాసాల మధ్యనే దుకాణాన్ని నిర్వహిస్తు న్నారు. అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే ఎవ్వరు బాధ్యత వహిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంతే కాకుండా ఈ దుకాణం ముందర అనేక ద్విచక్ర వాహనాలు నిలపడం తో ట్రాఫిక్ సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. ఈ రోడ్డులో సాయంత్రంవేళ వెళ్లాలంటే చాలా సమయం పడుతుందని వాహనదారులు చెబుతున్నారు. భద్రతా చర్యలు తీసుకోవడంలో అధికారులు లైట్ తీసుకుంటున్నా రనే విమర్శలు వినిపిస్తున్నాయి. ట్రాఫిక్ సమస్యను కూడా పోలీసులు పట్టించుకోవడం లేదని పలువురు అంటున్నారు. ప్రతి ఏటా కోట్లలో వ్యాపారం జరగడం ఈ దుకాణం ప్రత్యేకత..!

**లైట్ తీసుకుంటున్న అధికారులు...**

జిల్లాలో ఏర్పాటు చేసిన టపాసులు దుకాణాల్లో సరిగా వసతులు ఉన్నాయా, అనుమతులు ఉన్నాయా, ఫైర్ సెఫ్టీ అనుమతులు ఉన్నాయా లేవా అని తనిఖీలు చేయాల్సిన అధికారులు లైట్ తీసుకుంటున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. ఏదో తూతూ మంత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపుకున్నారని మరో పక్క విమర్శలు వస్తున్నాయి. ఫైర్ సేఫ్టీ పోలీస్, రెవెన్యూ అధికారులు తనకేం పట్టిపట్లనట్లుగా ఉంటున్నారు. ఇటీవల కాలంలో మన పక్కనే ఉన్న చిత్తూరు జిల్లాలో పోలీసుల తనిఖీల్లో అక్రమ నిల్వలు వెలుగుచూసిన విషయం తెలిసిందే. అంతేకాకుండా రాయచోటి పట్టణంలో సుమారుగా 26 దుకాణాలకు అనుమతులు అధికారులు ఇచ్చారు. ఈ దుకాణాల నిర్వాహకులు నిబంధనలు పాటిస్తున్నారో లేదో అధికారులు తనిఖీలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ దుకాణాలు అన్ని దాదాపుగా నివాసల మధ్యలో ఏర్పాటు చేశారు కాబట్టి అధికారులు నిరంతర నిఘా పెడితే ఏదైనా ప్రమాదం జరిగితే నివారించవచ్చు.

**తెల్ల కాగితంపై టపాసుల ధరలు..**

ఏ దుకాణంలో అయినా వస్తువులు కొనుగోలు చేసిన ఆ దుకాణానికి సంబంధించిన దుకాణం లైసెన్స్, టిన్ నెంబరు, జీఎస్టి నెంబరు ముద్రించి ఉన్న కాగితంపైనే బిల్లులు వేస్తారు. కానీ ఈ టపాసుల దుకాణంలో మాత్రం అంత వైరేటిగా ఉంటుంది. టపాసులు కొనుగోలు చేస్తే తెల్ల కాగితంపై టపాసులు పేర్లు రాయకుండా రేట్లు మాత్రమే వేస్తున్నారు. దీంతో కొనుగోలుదారులు ఏ టపాసుకు ఎంత రేటుఅని అర్థంకానీ స్థితిలో ఉన్నారు. అంతే కాకుండా ఈ దుకాణంలో ప్రతి ఏటా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నా పన్నులు సరిగా ప్రభుత్వానికి చెల్లిస్తున్నారా లేదా అని అడిగే వారు లేరు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఒరిజినల్ బిల్లు పేపర్లలో బిల్లులు వేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# "కాయ్ రాజా కాయ్ సబ్ రిజిస్టార్ కాయ్.."

**రాజంపేట మేజర్ న్యూస్:** నిర్దేశిత రుసుముతో సేవలు అందించాల్సిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, ఇప్పుడు అవినీతి రాజ్యంగా మారాయి. దస్తావేజుల రిజిస్ట్రేషన్లు నుంచి ఈసీ వరకు ప్రతి పని వెనక ఓ రేటు కట్టి, ముడుపు చెల్లించాల్సిందే అన్న దౌర్జన్య ధోరణి రాజంపేట పట్టణ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రాజ్యమేలుతోంది. సిటిజన్ చార్టర్లో పేర్కొన్న గడువులు కేవలం గోడల అలంకరణలకే పరిమితం అవుతున్నాయి. కార్యాలయంలోని ఆ అధికారి అధికార దర్పంతో కూర్చుంటే.. డాక్యుమెంట్ రైటర్లు అమ్మామ్యాల వ్యవహారం చక్కబెడుతున్నారు. ఐతే ఉన్నతాధికారికి పెద్దవాటా.. ఆ తర్వాత స్థాయిని బట్టి కార్యాలయాల సిబ్బందికి చిన్న చిన్న వాటాలుగా పంపిణీ చేసేది ఈ రైటర్లే... బేరాలు లేని లంచాల కార్యాలయంగా రాజంపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు పేరొందింది. రిజిస్ట్రేషన్ శాఖ వ్యవహారంలో నిర్ణీత ధరలకే కళ్ళు తిరుగుతున్నాయి.. అయినా తప్పదు కదాని, కార్యాలయం గడప తొక్కితే మెదడు మొద్దుబారడం ఖాయం. రాజంపేటలో అవినీతి తోడేళ్ళు సందట్లో సడేమియా అన్న చందంగా దోచుకునే పనిబడతారు. కాసులిస్తే కాని పని ఉండదు. కాసులతో కయ్యిలో పడగానే నిబంధనలు నిర్ధ్యంతరంగా పక్కకి తప్పిస్తారు.. ఎందుకివ్వాలని ప్రశ్నించామా..! అసలు నిబంధనలకు తోడు కొసరు నిబంధనలు కూడా కలిపి కళ్ళు తిరిగే పరిస్థితి కల్పిస్తారు. మొత్తానికి రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అవినీతి దేవతకు దేవాలయంగా మారింది. ప్రతి పనికి ఓ రేటు చొప్పున అధికారులు వసూళ్లకు పాల్పడుతున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ముడుపులు చెల్లించనిదే అసలు పనులు కావడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లాభం చేకూర్చే విధంగా నిబంధనలను ఉల్లంఘించి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రతి పనికి ఓ రేటును ఫిక్స్ చేసుకొని మరీ వసూళ్లకు పాల్పడుతున్నారు. భూములు, ఇతర ఆస్తులకు సంబంధించిన దస్తావేజుల రిజిస్ట్రేషన్లకు మార్కెట్ వ్యాల్యూ పైన సేల్ డీడ్ అయితే స్టాంపు డ్యూటీ 7.5శాతం చార్జీలు చెల్లించాలి. అదీగాక ప్రభుత్వ వాల్యూ డాక్యుమెంట్ 20 లక్షలు పైన ఉంటేజనుక 1% లెక్కన సబ్ రిజిస్టర్ కు ఇవ్వవలసిందే. గిఫ్ట్ డీడ్ గనుక అయితే (కుటుంబ సభ్యులకు) స్టాంపు డ్యూటీ 2.5%, కుటుంబ సభ్యులు కాని వారికి 3.5% చొప్పున చెల్లించాలి. భాగా పరిష్కారానికి 4%, మార్ట్ గేజ్ రుణాలకు 0.6% చెల్లించాలి. అయితే మార్కెట్ వాల్యూ మీద 0.5% నుండి 2% వరకు సబ్ రిజిస్టర్ కి లంచం చెల్లించుకోవాల్సి ఉంటుంది. పై చార్జీలు ఆన్లైన్లో చెల్లించాల్సి ఉండగా ఒక్కో డాక్యుమెంట్ పై రూ.10 వేలు వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు సమాచారం. నిబంధనల మేరకు లొసుగులు ఉన్న పక్షంలో కనీసం రూ. 30 వేల నుంచి రూ.20 వేల వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. సబ్ రిజిస్టర్ కార్యాలయ గోడలకు సిటిజన్ చార్టర్ బోర్డులు అతికించారు. కానీ అందులో పేర్కొన్న విధంగా సమయపాలన పాటించకపోవడంతో అవి నేడు ఆ కార్యాలయంలో అలంకార ప్రాయంగా మారాయి. సిటిజన్ చార్టులో ఒక్కో పనికి ఎంత సమయం పడుతుందనేది స్పష్టంగా పేర్కొన్నారు. భూముల దస్తావేజుల రిజిస్ట్రేషన్లు చేసేందుకు గరిష్ఠంగా 24 గంటల సమయం పడుతుండగా, కంప్యూటరైజ్డ్ ఎన్కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ) జారీ చేసేందుకు గంట, అలాగే ఈసీ నకలు మ్యానువల్ గా ఇచ్చేందుకు 24 గంటలు, పెళ్లిళ్ల రిజిస్ట్రేషన్ కు గంట, పెండింగ్ డాక్యుమెంట్లు ఇచ్చేందుకు ఒకరోజు, పెండింగ్ డాక్యుమెంట్లు సెక్షన్ 47-ఏ కింద జారీ చేసేందుకు 7 రోజులు, భూముల మార్కెట్ వ్యాల్యూ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు గంటసమయం కేటాయిస్తూ సిటిజన్ చార్టులో పేర్కొన్నారు. అయితే ఈ నిబంధనలన్నీ బోర్డులకే పరిమితం అవుతున్నాయి.

### గతంలో జోరుగా అక్రమ రిజిస్ట్రేషన్లు

గత ప్రభుత్వంలో అధికారం అడ్డం పెట్టుకొని కొంతమంది నాయకులు పాస్ పుస్తకాలు లేకుండానే భూమిని వేరేవారి పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయటం, జిరాక్స్ పత్రాలతో రిజిస్ట్రేషన్లు చేయటం వంటి అక్రమాలు రాజంపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గతంలో ఎక్కువగా జరిగినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. వీరికి కూడా అక్కడే పని చేస్తున్న రైటర్లు కూడా అన్ని విధాలుగా సహకరించినట్లు ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.

### సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారిక అవినీతి

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రతి పనికి డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రిజిస్ట్రేషన్లు చేయించాలంటే ముడుపులు చెల్లించాలనే ఆరోపణలు కూడా ఉన్నాయి.లంచం ఇస్తే ఎటువంటి పనినైనా గంటల వ్యవధిలో చేయటం ఈ కార్యాలయానికి పరిపాటిగా మారింది.

### "రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మేలు.."

రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లాభం చేకూర్చే విధంగా నిబంధనలను తుంగలోతొక్కి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని తెలుస్తుంది. అవినీతి మయంగా మారిన సబ్ రిజిస్టర్ కార్యాలయాలయం పరిస్థితి ఏమాత్రం మారలేదు. ఆఫీసుల్లోకి డాక్యుమెంట్ రైటర్లు, అనధికార వ్యక్తులను అనుమతించొద్దని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రే షన్ శాఖ కీలక ఉత్తర్వులు జారీ చేసినా.. అధికారులు మాత్రం అమలు చేయకపోగా వసూళ్ల పర్వం కొనసాగుతూనే ఉన్నారు. ఇటీవల ఏపీ సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో ఏసీబీ జరిపిన దాడుల సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ల లంచాల వసూళ్లకు డాక్యుమెంట్ రైటర్లే బినామీలుగా ఉంటున్నారని తేలడంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డాక్యుమెంట్ రైటర్లతో పాటు, అనధికారిక వ్యక్తులెవరూ ఆఫీసుల్లోకి రావొద్దంటూ ఆదేశాలు జారీ చేసింది. కానీ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో పరిస్థితి మాత్రం ఎప్పటిలాగానే ఉంది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద వందల మంది డాక్యుమెంట్ రైటర్లు, అనధికారిక వ్యక్తులు, జిరాక్స్ దుకాణాల్లో హవా కొనసాగిస్తుండడం ఇక్కడ విశేషం..



# గ్రామ పంచాయతీలో ఆదాయ వనరులను సమకూర్చుకోవాలి

**-ఒంటిమిట్ట ఎంపీడీవో సుజాతమ్మ**



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** మండలం లోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీ లోని ఆదాయ వనరులను సమకూర్చుకొని పంచాయతీ లను అభివృద్ధి పరచుకోవాలని ఎం పి డి ఓ సుజాతమ్మ తెలిపారు.మండల కేంద్రం అయిన ఒంటిమిట్టలోని ఎంపీడీవో కార్యాలయం సభా భవనంలో శుక్రవారం గ్రామపంచాయతీలలో సొంతగా వనరులను సమకూర్చుకునే అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో సుజాతమ్మ మాట్లాడుతూ గ్రామపంచాయతీలు ప్రభుత్వము ఇచ్చే స్కీముల మీద ఆధారపడకుండా గ్రామపంచాయతీలో ఖాళీగా ఉన్న స్థలాల్లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్వహించుకొని వాటి బాడుగుల ద్వారా ఆదాయాన్ని పొందాలన్నారు. గ్రామపంచాయతీలో నూతనంగా ఏవైనా ఫ్యాక్టరీలు గాని, నివాస గృహాలు గాని నిర్మించుకోవాలంటే గ్రామపంచాయతీ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలో ఉన్న ప్రతి ఒక్కరు సకాలంలో ఇంటి పనులు చెల్లించాలన్నారు. ఎవరైనా ఎన్నారైలు ముందుకు వచ్చి గ్రామాలను దత్తత తీసుకోవచ్చు అన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో అభివృద్ధి పనులను స్వచ్ఛందంగా నిర్వహించవచ్చు అన్నారు. గ్రామాల్లో నివాస గృహిణిలు చెత్తా, చెదారాలను ఎక్కడబడితే అక్కడ పడేయకుండా తడి చెత్తను ,పొడి చెత్తను వేరు చేసి గ్రామంలోకి హరిత రాయబారుల వాహనం వచ్చినప్పుడు అందులో పడేయాలని తెలియజేశారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు, గ్రామ కార్యాదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## చిట్వేలిలో దంచికొట్టిన వాన



**చిట్వేలి, మేజర్ న్యూస్:** చిట్వేలులో వాన దంచి కొట్టింది శుక్రవారం, ఉదయం నుండి వాతావరణం మార్పులు రావడం మధ్యాహ్నం నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. మండల కేంద్రంలోని చిట్వేలి, గరువు పల్లె, రోడ్డు దర్గా వద్ద మోకాళ్ళ లోతు నీళ్లు నిలబడ్డాయి. వచ్చే పోయే వాహనాలు వచ్చినప్పుడల్లా నీరంతా దర్గా లోపలికి వెళ్ళాయి. అక్కడికి వెళ్లే భక్తులు నానా ఇబ్బందులు పడ్డారు. వర్షం పడితే చాలు అక్కడ వెళ్లాలంటే ఇబ్బందే ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లలకు నీటిలో నడవాలంటే కష్టతరంగా మారింది. వానొచ్చే వరదొచ్చే అన్న పాట గుర్తుకు తెస్తుంది అక్కడ ఉన్న పరిస్థితి. ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు చొరవచూపి దర్గా వద్ద వంకను తలపిస్తున్న పరిస్థితిని గమనించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను కోరారు.

## పంచాయతీల అభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధచూపండి

**- అధికారులకు జెడ్పి సీఈఓ రవికుమార్ నాయుడు సూచనలు**



**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** పంచాయతీల అభివృద్ధి కోసం అందరూ కలసి బాధ్యతగా పనిచేయాలని చిత్తూరు జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు పేర్కొన్నారు. పెద్దమండ్యం మండలంలో శుక్రవారం ఆయన పర్యటించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడను ఆయన పరిశీలించారు.అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జెడ్పీ సీఈఓ మాట్లాడుతూ వర్షాలు ధాటికి దెబ్బతిన్న చెరువులు,గ్రామాల రోడ్ల వివరాలు అందజేయాలన్నారు.అలాగే మండలంలో అభివృద్ధి పనులకు కూడా నివేదికను సిద్ధం చేయాలన్నారు.ఇందులో భాగంగా పెద్దమండ్యం మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ,నారా శ్రీనివాసులు,రఘునాథ్ యాదవ్, మధుకర్ యాదవ్, బాలసుబ్రహ్మణ్యం తదితరులు జడ్పి సీఈఓను మర్యాదపూర్వకంగా కలిశారు.మండల అభివృద్ధికి కృషి చేయాలని,తగినన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామాల అభివృద్ధి కోసం అధికారులతో కలిసి ముందుకు సాగాలని ఆయన సూచించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ రావు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల ప్రైవేటుకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణలో ధ్వజారెడ్డి





**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలోని కుక్కల దొడ్డి గ్రామంలో శుక్రవారం గురువారం గ్రామ ప్రజలతో పాటు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల ననుసరించి రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా కుక్కలు దొడ్డి ప్రాంతంలో వైసీపీ సీనియర్ నాయకులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి నాయకులు అందరితో కలిసి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ ప్రాంత సమస్యలు గురించి తెలుసుకోని వాటికి పరిష్కారం చేస్తామని ఆయన అన్నారు. గ్రామానికి సంబంధించిన సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాలెం కోట రత్నమ్మ చంద్ర, సి హెచ్ రమేష్ స్థానిక సర్పంచ్ రమణ , కోడూరు సర్పంచ్ శివయ్య దార్ల చంద్రశేఖర్ ఆనాల చెంగల్రెడ్డి దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు రమేష్ మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు,కంభం శ్రీనివాసులురెడ్డి, మాజీ సర్పంచ్ జాకీర్, చాన్ బాష గునిశెట్టి రమేష్ లత తో పాటు గిరిజన గ్రామస్తులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీస్థాయిలో పాల్గొన్నారు.

# సాయి మాన్య ట్రేడర్స్ టపాసుల దుకాణాన్ని తనిఖీ

**-నిబంధనల ప్రకారం టపాసుల దుకాణం ఏర్పాటు చేయాలి**

**-పర్మనెంట్ లైసెన్స్ దుకాణానికి సీసీ కెమెరాలు అమర్చాలి**

**-రైల్వే కోడూర్ రూరల్ సీఐ వెంకటేశ్వర్లు**



**చిట్వేలి, మేజర్ న్యూస్:** పటాసుల విక్రయం పై నిబంధనలు తప్పనిసరి పాటించాలని అతిక్రమిస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని పటాసుల లైసెన్స్ లేకుండా విక్రయిస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు వారి లైసెన్సును కూడా రద్దు చేస్తామని రైల్వే కోడూరు రూలర్ సీఐ వెంకటేశ్వర్లు, వెల్లడించారు. శుక్రవారం, మండల కేంద్రంలోని గరువు పల్లి, ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న సాయి మాన్య ట్రేడర్స్ టపాసుల దుకాణాన్ని సీఐ తనిఖీ చేశారు. లైసెన్సును పరిశీలించారు. మూడు సంవత్సరాల లైసెన్స్ ఉన్నట్లు ధ్రువీకరించారు. మార్చి 2026 కు లైసెన్స్ గడువు పూర్తవుతుంది. అగ్నిమాపక పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. దుకాణ యజమానిని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నీటి వసతి వాటి పరికరాలు పనిచేస్తున్నాయా లేదా అని పరిశీలించారు. నిబంధనల ప్రకారమే టపాసుల దుకాణాలు ఏర్పాటుకు సిద్ధం కావాలని అతిక్రమించిన వారిపై కొరడా గుళించక తప్పదని సూచించారు. మూడు సంవత్సరాల పాటు ఉన్న లైసెన్స్ టపాసులు నిలువున్నచోట సీసీ కెమెరాలు తప్పనిసరి పెట్టాలని యజమానికి సూచించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దీపావళి పండుగ నేపథ్యంలో ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు టపాసుల దుకాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ప్రభుత్వం విధించిన నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని వాటిని అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్సు పొందిన వారు టపాసుల అమ్మకాల అనుమతి ఎన్ని రోజులపాటు ఇచ్చారు. ఆ నిబంధన ప్రకారమే అమ్మకాలు జరపాలన్నారు. జీఎస్టీ సేవ్ చేయడం వలన ధరలు కూడా తగ్గాయని సూచించారు. అధిక ధరలకు టపాసులు అమ్మిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ప్రజలకు నిర్దేశించిన ప్రకారమే అమ్మకాలు జరపాలని సూచించారు. దుకాణాలు నిర్మాణస్య ప్రాంతాల్లో మాత్రమే దుకాణాలు పెట్టాలన్నారు. ప్రజల భద్రత దృష్ట్యా ఇది అత్యంత ముఖ్యమని వివరించారు. దుకాణాల వద్ద నీరు ఇసుక అగ్నిమాపక సౌకర్యాలు అందుబాటులో ఉండాలని చెప్పారు. ప్రజలు దీపావళి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని పిల్లలు, పెద్దల పర్యవేక్షణలో బాణాసంచా కాల్చాలని ప్రజలకాయన విజ్ఞప్తి చేశారు. పటాసుల దుకాణాలు ఏర్పాటు వద్ద ఎటువంటి గందరగోళానికి గురిచేసిన ప్రజలకు ఇబ్బంది కలిగించిన అటువంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ నిర్బంధనలను ఉల్లంఘించి అక్రమంగా బాణాసంచా విక్రయిస్తే అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు.దుకాణాలు ఏర్పాటు చేసిన వారు ఒకరికొకరు ఘర్షణ పడ్డ అక్కడ ఎటువంటి అలజడి సృష్టించిన అప్పటికప్పుడే ఆ దుకాణాల లైసెన్సు రద్దు చేసేందుకు నిర్ణయాలు తీసుకోబడతాయని తెలియజేశారు. లాభాల ఆశతో దుకాణదారులు ప్రజలను మోసం చేయడం వంటి ప్రవర్తనను సహించబమన్నారు ప్రామాణిక ధరలకు విక్రయాలు జరగాలని దుకాణదారులకు సూచించారు. మండల వ్యాప్తంగా లైసెన్సు లేనివారు టపాసులు తెచ్చి విక్రయించినట్లు తెలిస్తే అటువంటి వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు.

# మానవత్వాన్ని ప్రతిబింబించేలా హెల్పింగ్ మైండ్స్ సేవలు

**- బీహార్ వ్యక్తి మృతదేహానికి దహన సంస్కారాలు**

**- పుట్టుక ఎలా ఉన్నా మరణం గొప్పగా ఉండాలి : అబూబక్కర్ సిద్దిక్**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** బీహార్ రాష్ట్రానికి చెందిన కూలి పనులు చేసుకునే వ్యక్తి మరణించడంతో మదనపల్లి వన్ టౌన్ పోలీస్ శాఖ వారు అతని మృతదేహాన్ని మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉంచారు.అతని కుటుంబ సంబంధికులు ఎవరు ముందుకు రాకపోవడంతో హెల్పింగ్ మైండ్స్ బృందానికి సమాచారం అందించగా,అతని దహన సంస్కరాలు హిందు సాంప్రదాయ బద్ధంగా,హిందు స్మశాన వాటికలో నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ఎవరు లేని వారికి తమ సంస్థ ముందుకు వచ్చి అనాథ మృతదేహాలను,అనాథలుగా వదలకుండా వారివారి మత సాంప్రదాయ బద్ధంగా దహన సంస్కారాలు తమ సంస్థ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.కరోనా విపత్కర పరిస్థితుల్లో 917 కరోనా మృతదేహాల అంత్యక్రియలు,వందలాది అనాథ మృతదేహాల అంత్యక్రియలు,ఫుడ్ బ్యాంక్,సానిటరీ ప్యాడ్ బ్యాంక్,ఉచిత బాడీ ఫ్రీజర్ బాక్స్,రక్తదాన శిబిరాలు,క్యాన్సర్ భాదితులకు ఉచితంగా విగ్గులు పంపిణీ ఇలా పలు సేవలను హెల్పింగ్ మైండ్స్ బృందం అందిస్తోంది.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్,సంస్థ సభ్యులు కమ్మల ఆనంద్,సమీర్,నవీన్ ఆర్.ఆర్ అంబులెన్స్ సుబ్బు పాల్గొన్నారు.



# అభివృద్ధికి అడ్డంకులు సృష్టించడమే వైఎస్సార్సీపీ విధానం

**- కూటమి ప్రభుత్వంపై బురదజల్లడమే ఆ పార్టీ నాయకుల పని - ట్రాఫిక్ కష్టాల నుండి విముక్తి కోసమే మార్కెట్ యార్డ్ మార్పు - మదనపల్లె కూటమి నాయకుల వెల్లడి**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కల్తీ మద్యం మూలాలు వైసీపీవేనని,కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్షం బురదజల్లుతోందని కూటమి నేతలు ధ్వజమెత్తారు.శుక్రవారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనల మేరకు మదనపల్లి పట్టణం, బెంగళూరు బస్టాండ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జరిగిన ప్రాత్రకేయుల సమావేశంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీసే విధంగా కల్తీ మద్యం నిందమోపడం మరియు మదనపల్లి నియోజక వర్గాన్ని ఆసియా ఖండంలో అతిపెద్దదైన మదనపల్లి టమోటా మార్కెట్ యార్డ్ గురించి అసెంబ్లీలో మాట్లాడి తక్షణమే శానిటోరియం దగ్గర స్థలాన్ని పరిశీలించి అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న సందర్భంగా ఓర్చుకోలేక ఎక్కడ ఎమ్మెల్యే అభివృద్ధి చేస్తారోనని ప్రతి పక్షం బురద జల్లుతొందని విమర్శలు గుప్పించారు. మదనపల్లిలోరాబోయే10సంవత్సరాలు షాజహాన్ బాషా ఎమ్మెల్యేగా కొనసాగుతారని, ఎమ్మెల్యేకి ఎప్పుడుప్రజలుఅండగాఉంటారన్నారు.దీన్ని జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు గత ప్రభుత్వంలో అభివృద్ధి చేయడం విస్మరించి నేడు అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు. ఇప్పటికైన వైసీపీ తమ వైఖరి మార్చు కోకుంటే ఒక్క స్థానం కూడ మిగలదని ఎద్దేవా చేశారు. మదనపల్లి పట్టణంలో రోజురోజుకి పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యను గుర్తించి,శానిటోరియం వద్ద ఏర్పాటు చేయడానికి స్థలం పరిశీలిస్తే దాన్ని స్వాగతించడం పోయి,విమర్శలు గుప్పించడం వారి విజ్ఞతకే వదిలేస్తామని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల కంటే అధికంగా సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులు అమలు చేస్తూ ప్రజల హృదయాలను చురగొందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మోడెం సిద్దప్ప,బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,జంగాల వెంకటరమణ, రాటకొండ శ్రీనివాసులు నాయుడు,ఎస్.ఆర్. షంషీర్, నాగూర్ వలి (షో ఆప్ శీనా),శ్రీరామ సహదేవ నాయుడు,మండిపల్లె మధుసూదన్ రెడ్డి, కొరముట్ల నాగరాజు,బైగారి భారతి నాయుడు, బైగారి రాజానాయుడు,సుదిళ్ల సుధాకర్,బాలు స్వామి, దారం అనిత,రైస్ మిల్ శశి కుమార్, నాగమణి,ముసలికుంట నాగయ్య,బోనాసి జాన్ బాబు, డి.రమేష్ రెడ్డి,రెడ్డి రాయల్,చల్లా చలపతి,కొత్తిండ్లు దొరస్వామి నాయుడు,కత్తి లక్ష్మన్న,జీవి నాయుడు, నవీన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# గంగాభవాని అమ్మవారికి కుంకుమార్చన పూజలు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మాధవరం 1 పంచాయతీ బంగారుపేటలో వెలసిన శ్రీ గంగాభవాని అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆశ్వయుజ మాసం శుక్లపక్షం శుక్రవారం పురస్కరించుకుని ఆలయ నిర్వహకులు అమ్మవారిని నూతన పట్టు వస్త్రాలు పుష్పమాలికలతో అత్యంత సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు ఆలయంలో నిర్వహించిన కుంకుమార్చన పూజలో చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళలు పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయల 496వ వర్ధంతి



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట పట్టణంలో పాత బస్టాండ్ సర్కిల్లో ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద కాప్స్ రాక్స్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకృష్ణదేవరాయల వారి 496వ వర్ధంతిని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాప్స్ రాక్స్ జోనల్ అడ్మిన్ మరియు పి ఆర్ ఓ నేతి నాగేశ్వర ,ఉప్పు సాంబశివరావు. మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు వారి 496 వర్ధంతిని ఆంధ్ర రాష్ట్రంలోనే కాకుండా యావత్ దక్షిణ భారతదేశంలో ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరుగుతోందని అన్నారు. దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన శ్రీకృష్ణదేవరాయలు ఆయన పరిపాలనలో దక్షిణ భారతదేశంలో అన్ని కులాలకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ దక్షిణ భారతదేశంలో కుంటలు ఇప్పటికీ ఉన్నాయంటే, శ్రీకృష్ణదేవరాయలు ఆనాడు నిర్మించడం జరిగిందన్నారు. ఆయన నిర్మించిన చెరువులు ఈరోజు వరకు కూడా అన్ని రాష్ట్రాలలో కూడా ఉపయోగించుకుంటున్నారని అన్నార.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సాయి లోకేష్ , మర్రి రవి , రమణ , నరసింహులు , హెల్పింగ్ హాండ్స్ రమణ , శ్రీనివాసుల రాజు మాట్లాడు తూ రాయలసీమ ప్రాంతాన్ని రతనాలసీమగా మార్చినటువంటిమహొన్నతమహనీయుడు శ్రీ శ్రీకృష్ణదేవరాయలుఅనిభారతదేశంలోనిహిందూ దేవాలయాలలో తనదైన శైలిలో పేరుగాంచిన వ్యక్తిని భారతదేశంలోనే కాకుండా ప్రపంచం మొత్తం తెలియజేసేలా చేసినటువంటి వ్యక్తిని వారు తెలిపారు. కాప్స్ రాక్స్ ముఖ్య సలహాదారుడు బండ్ల రాజేష్ ఎన్ఆర్ఐ కువైట్ బలిజల ఉపాధ్యక్షుడు సిరిశెట్టి మల్లికార్జున మాట్లాడుతూ ఈపేరు వినగానే ఏదో భావోద్రేకంకలుగుతుందాని కేవలం ఇరవైయేండ్లకే సింహాసనం అధిష్టించి ఓటమి ఎరగని చక్రవర్తిగా దాదాపు దక్షణభారతదేశాన్ని మొత్తం పరిపాలించిన గొప్పపాలకుడుగా కీర్తి గడించిన దక్షిణాపథ చక్రవర్తి యుద్ధవ్యూహరచనలలో దిట్ట స్వయంగాతానేముందువుండిసైన్యాన్ని నడిపేవారు యుద్ధాలు చేస్తున్నా పరిపాలనను అశ్రద్ధచేయని విరుదని పరిపాలించింది 20 యేండ్లే' అయినా చరిత్రలో తనదైన చెరగని ముద్రవేశారాయన అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో 300 మంది పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం కాప్స్ రాక్స్ మండల అడ్మిన్స్ పలుకూరు అశోక్ కుమార్, తోట గురునాదం, ముత్యాలపాటి చంద్రశేఖర్, పలుకురి భాస్కర్, కొట్టె శ్రేహరి, ధరిమిశెట్టి విజయ్, వర్ధనగారి ప్రసాద, వెంకటసుబ్బయ్య కాప్స్ రాక్స్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న చప్పిడి సోదరులు



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండల పరిధిలోని కంచిపాటి వాండ్లపల్లిలోనూతనంగా నిర్మాణం చేపట్టి గ్రామ దేవత ను నాగదేవతల విగ్రహాల ప్రతిష్ట ప్రారంభోత్సవానికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు విచ్చేసి గ్రామదేవత,నాగదేవతలకుచప్పిడిమహేష్‌నాయుడు,చప్పిడి రమేష్ నాయుడులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం చప్పిడి మహేష్ నాయుడును, చప్పిడి రమేష్ నాయుడులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం చప్పిడి సోదరులు మాట్లాడుతూ గ్రామదేవతనాగదేవతలకృపకంచిపాటివాండ్లపల్లిగ్రామస్థులపైనఎల్లవేళలా ఉంటుందని నాగదేవతల వల్ల మండల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని దేవతలనుప్రార్థించారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఒంటిమిట్ట పీహెచ్సీ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన

**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలం.గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తున్న వైద్యులకు ఇన్సెంటివ్‌లు పెంచాలని డిమాండ్ చేస్తూ విజయవాడలోఇటీవలచేపట్టిన నిరసనకు రాష్ట్రవ్యాప్తంగా మద్దతు వెల్లువెత్తుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం నాడు ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ)లో వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి సంఘీభావం ప్రకటించారు వైద్య బృందం ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్యులకు ప్రస్తుత 15 శాతం ఇన్సెంటివ్‌ను 20 శాతానికి పెంచాలని, అలాగే ఉద్యోగ భద్రత, వనరుల సరఫరా వంటి సమస్యలపై ప్రభుత్వం తక్షణం స్పందించాలని కోరుతోంది విజయవాడలోని ఉద్యమానికి సంఘీభావంగా ఒంటిమిట్ట పీహెచ్సీ సిబ్బంది చేపట్టిన ఈ నిరసన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. వైద్యుల సమస్యలు సాధారణ ప్రజల ఆరోగ్య సేవలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, ప్రభుత్వాన్ని తక్షణ చర్యలకు ఆహ్వానిస్తున్నామని వారు స్పష్టం చేశారు వైద్య సేవల ప్రాధాన్యతను గుర్తించి, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్నసిబ్బందికితగినగుర్తింపుఇవ్వాలని,ప్రభుత్వ లక్ష్యాలు చేరుకోవాలంటే ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థ బలపడాల్సిందే అని వారు హితవు పలికారు.



# యువపౌరుల ఆర్థిక విద్యపై మిట్స్ యూనివర్శిటీలో వర్క్‌షాప్




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బీ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్‌మేనేజ్మెంట్ విభాగం వారు కోటక్ సెక్యూరిటీస్ వారి సహకారంతో "యువ పౌరుల ఆర్థిక విద్య (ఫైనాన్సియల్ ఎడ్యుకేషన్ ఫర్ యంగ్ సిటిజన్స్) మరియు సెక్యూరిటీస్ మార్కెట్ (సెక్యూరిటీస్ మార్కెట్)" అనే అంశంపై రెండు రోజులపాటు వర్క్‌షాప్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బి.నాగార్జున,సెక్యూరిటీస్ మార్కెట్‌ట్రైనర్,ముంబైపాల్గొన్నారు.ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆర్థిక అంశాలనుపెంపొందించడంమరియు సెక్యూరిటీస్ మార్కెట్ (పెట్టుబడి మార్కెట్) గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ వర్క్ షాపును ఏర్పాటు చేసినట్లుతెలిపారు.స్టాక్ మార్కెట్,బాండ్లు, మ్యూచువల్ ఫండ్స్,షేర్లు వంటి పెట్టుబడి సాధనాల గురించి విద్యార్థులకు వివరించారు. మార్కెట్‌లో పెట్టుబడి చేయడానికి ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు,రిస్క్‌మేనేజ్‌మెంట్ మరియు నియంత్రణ సంస్థలైన సెబీ (సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్‌ఇండియా)వంటి సంస్థచే ఏర్పాటు చేయబడిన (ఎన్ఐఎస్ఎం)నేషనల్‌ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్ వంటివి భారతదేశంలోని ఆర్థిక సెక్యూరిటీల మార్కెట్‌లలో ధృవీకరణ మరియు విద్యా కార్యక్రమాలను అందించే సంస్థల పాత్ర గురించి అవగాహన కల్పించారు.నేటి యువత ఆర్థిక నిర్ణయాలలో అవగాహనతో వ్యవహరించి సురక్షితపెట్టుబడులుచేయడం ద్వారా భవిష్యత్తులో ఆర్థికస్థిరత్వంసాధించగలరనితెలిపారు. సెక్యూరిటీస్ మార్కెట్ దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తుందని,ఈ రంగంలో అవగాహన కలిగిన యువత దేశాభివృద్ధికి తోడ్పడగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీన్,స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ డాక్టర్‌భానుశ్రీరెడ్డి,కోఆర్డినేటర్ డాక్టర్ ఈ.జ్ఞాన ప్రసూన,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజలందరూ దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలి

బాణసంచా భద్రత నిర్వహణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రజలందరూ దీపావళి పండుగను ఆనందంగా మరియు సురక్షితంగా జరుపుకోవడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో దీపావళి పండుగను పురస్కరించుకుని బాణసంచా స్టాళ్ల అనుమతులు, భద్రతా చర్యలు, నిబంధనల పాటింపు తదితర అంశాలపై అన్ని మండలాల తాసిల్దార్లు, పోలీసు, అగ్నిమాపక శాఖ విద్యుత్ శాఖ తదితర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అగ్నిమాపక ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వన్ మ్యాన్ కమిటీ ఇచ్చిన సూచనలు అన్నింటిని టపాసులు అమ్మే షాపుల యాజమాన్యం వారు పాటించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ నియమ నిబంధనలు, అన్ని రకాల భద్రత చర్యలను తప్పక పాటిస్తూ సంప్రదాయ పండుగను సంతోషంగా నిర్వహించుకునేలా రెవెన్యూ పోలీసు అగ్నిమాపక శాఖ విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టపాసులు అమ్మే దగ్గరలో అవసరమయ్యే అగ్నిమాపక సేవలు ఆసుపత్రి సేవలు ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. నిబంధనల మేరకు ఫైర్ క్రాకర్స్ షాపులను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నిబంధనల మేరకు షాపులు ఏర్పాటు చేస్తున్నారా లేదా అని రెవిన్యూ అధికారులు తనిఖీ చేయాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. షాపులు ఏర్పాటు చేసిన ప్రాంతంలో వాహనాల పార్కింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టం ను ఏర్పాటు చేయాలన్నారు. సబ్ కలెక్టర్లను మరియు ఆర్డీవోనుఉద్దేశించి మాట్లాడుతూ అన్ని బాణసంచా తయారీ గోడౌన్లను, స్టాళ్లను పరిశీలించి షాపుల యాజమాన్యం వారితో సమావేశం నిర్వహించి తగు ఆదేశాలు ఇవ్వాలని ఆదేశించారు. అందుకు సంబంధించి విధివిధానాలను ఇప్పటికే సంబందిత శాఖలఅధికారులకు పంపించడం జరిగిందన్నారు. విద్యుత్,అగ్నిమాపక, పోలీసు, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలు దీపావళి పండుగను సంతోషంగా, సురక్షితంగా జరుపుకునేలాచర్యలుతీసుకోవాలన్నారు. బాణసంచా విక్రయకేంద్రాల నిర్వాహకులు క్రింది నిబంధనలను తప్పక పాటించాలి : షాపుల ముందు ఇసుక, నీటి బక్కెట్లు వంటి ఫైర్ అండ్ సేఫ్టీ నిబంధనలను పాటించేల చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు బాణాసంచా కొనుక్కుని తీసుకువెళ్లి ఇంట్లో కాల్చుకునేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను షాపుల వద్ద బహిరంగంగా ప్రదర్శించాల న్నారు. బాణసంచా విక్రయ శాలల మధ్య నిబంధనలకు లోబడి డిస్టెన్స్ పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టాళ్ల ముందు అన్నిరకాల బాణసంచాకు సంబంధించి ధరల పట్టికలను బహిరంగంగా ప్రదర్శించాలన్నారు. స్టాళ్ల వద్ద, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, డిఆర్ఓ మధుసూదనరావు,అగ్గిమాపక శాఖ అధికారి అనిల్ కుమార్, విద్యుత్ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, మ్యాజిస్టీరియల్ సెక్షన్ సూపరింటెండెంట్ భీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో సర్వతోముకాభివృద్ధి దిశగా ఏపీ

– రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి గౌడ్ – ఘనంగా సన్మానించిన వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సూచన మేరకు మదనపల్లి నియోజకవర్గ పరిశీలకులు,రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి గౌడ్ఆధ్వర్యంలోశుక్రవారంరాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మదనపల్లి నియోజకవర్గానికి చెందిన వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ సభ్యులు,అలాగే తెలుగుదేశం పార్టీ,కూటమి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ ఇటీవల జరిగిన ప్రధానమంత్రి పర్యటన విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. నకిలీ మద్యం నిర్మూలన,గూగుల్ కంపెనీ పెట్టుబడులు ,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వంటి అంశాలని ఆయన వివరించారు. ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న సూపర్ సిక్స్ – సూపర్ హిట్స్ వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అన్నివర్గాల ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయని,రాష్ట్రం సర్వతో ముకాభివృద్ధి దిశగా సాగుతోందని ఆయన తెలిపారు. గతంలో గూగుల్ కు నూడుల్స్‌కు కూడా తేడా తెలియని వారు ఇప్పుడు విమర్శలు చేస్తూ మాట్లాడుతుంటే, అది దయ్యాలు వేదాలు వల్లినట్లుందని ఎద్దేవా చేశారు.



ప్రజల సుభిక్షత,సామాజిక సమానత్వం మరియు సంక్షేమం కోసం పనిచేసే నిజమైన ప్రభుత్వం దేశంలోఎక్కడైనాఉందంటేఅదిమన ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం మాత్రమేనని స్పష్టం చేశారు. శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా ఆధ్వర్యంలో మదనపల్లి నియోజకవర్గంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపాలిటీతో పాటు అన్నిచోట్లా కూటమి అభ్యర్థులను గెలిపించుకొని నారా చంద్రబాబు నాయుడుకి విజయ కానుకఅందించాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. అనంతరం వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు గురుమూర్తి గౌడను శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ దేవరింటి శ్రీనివాసులు,శాలివాహన కార్పొరేషన్ స్టేట్‌డైరెక్టర్‌భావనబాబ్జి,వాల్మీకి/బోయ కార్పొరేషన్ డైరెక్టర్‌మంద్యంప్రభాకర్,ఏపీఎస్ఆర్టీసీ ఎం ప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా),మల్లికార్జున రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిశెట్టి ఆంజనేయులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చల్లా నరసింహులు, శ్యామలమ్మ,రాష్ట్ర బీసీ నాయకులు రెడ్డి శేఖర్,మాజీ జడ్పిటిసి మునిరత్నం,రామసముద్రం నాయకులు సీతాపతి, జనసేన,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీ నుండి వైఎస్ఆర్సిపి పార్టీలకి చేరిన 10 కుటుంబాలు

**వీరబల్లి మేజర్‌న్యూస్ :** మండలంలోని వంగిమల్ల గ్రామం నుండి దాదాపు పది కుటుంబాల టిడిపికార్యకర్తలు శుక్రవారం వైఎస్ఆర్సిపి పార్టీలో చేరడం జరిగింది. వీరబల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో చేరడం జరిగింది. చేరిన వారిలో పెదివేటి వేరు నాగయ్య, చెన్నయ్య, బాలయ్య, ఆలీ బాబు, అశోక్ కుమార్, తదితరులు పార్టీలో చేరారు. వంగమల పంచాయతీ కొందరి వైఎస్ఆర్సిపి నాయకుల సహాయ సహకారాలతో వీరు పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ప్రజలకు ఏమి న్యాయం జరగలేదన్నారు, ప్రజలు నేటికీ నిరుత్సాహంతో బతుకుతున్నారని చెప్పారు. గత జగనన్న పరిపాలనలో ప్రజలు సుఖసంతోషాలతో ఆర్థిక అభివృద్ధితో జీవనం సాగించేవారని వారు పేర్కొన్నారు. అనంతరం ఒంగిమాళ్ళ వైఎస్ఆర్సిపి నాయకులు కలిసి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్గా ఎన్నికైన విజయభాస్కర్ రెడ్డిని, ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని, రాజంపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి యువ నాయకులు మదన్ రెడ్డిని పూలదండలతోసాల్వాలతోఘనంగా సత్కరించారు.



ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ పార్టీ నాయకులు రెడ్డప్ప రెడ్డి, తారకేశ్వర్ రెడ్డి, సురేంద్ర నాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి, సొసైటీ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలు,ర్యాగింగులకు దూరంగా ఉండాలి

– సీఐ గోపాల్ రెడ్డి సూచనలు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** విద్యార్థులు మత్తు పదార్థాలు,ర్యాగింగులకు దూరంగా ఉండాలని సీఐ గోపాల్ రెడ్డి సూచించారు. శుక్రవారం సుంకు జూనియర్ కళాశాల నందు యాంటీ డ్రగ్స్,సైబర్ క్రైమ్,మైనర్ డ్రైవింగ్ మరియు శక్తి యాప్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదని,వాటికి బానిసైతే భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుందన్నారు. అదేవిధంగా ప్రస్తుతం సైబర్ నేరాలు అధికమైపోయాయని,వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటీపీల పేరుతో ఖాతాలలో నగదు మాయం చేస్తారన్నారు. మత్తు పదార్థాలు,ర్యాగింగ్ వంటివి మీ పరిసరాలలో ఎక్కడైనా జరిగితే మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకు కాలేజ్ ప్రిన్సిపల్ మంజునాథ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జూనియర్ కాలేజీ విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన..



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె జూనియర్ కాలేజీ విద్యార్థి హామీద్ హుస్సేన్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికకావడంవిశేషం. పలమనేరు హై స్కూల్ లో గురువారం జరిగిన ఎస్‌జిఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ అండర్ 19 బాల బాలికల ఎంపికలో తంబళ్లపల్లె విద్యార్థి హామీద్ హుస్సేన్ తన ఉత్తమ ప్రతిభచూపిరాష్ట్రస్థాయిపోటీలకుఎంపికైప్రశంసలు అందుకు న్నాడు. హామీద్ హుస్సేన్ ఎంపికపై షూటింగ్ బాల్ అంతర్జాతీయ క్రీడాకారుడు యూసఫ్, వాలీబాల్ కోచ్ ప్రిన్సిపల్, అధ్యాపకులు, తంబళ్లపల్లె సీనియర్ క్రీడాకారులు, జూనియర్ కాలేజ్ అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు.

# సుప్రీం న్యాయమూర్తిపై దాడి దేశ చరిత్రలో దుర్దినం

– దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి : ఎంఆర్పీఎస్




**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్:** భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణగవాయిపైనిండున్యాయస్థానంలో ఆయన విధి నిర్వహణలో ఉండగా దాడి జరగడం దేశ చరిత్రలో దుర్దినమని ఎంఆర్పీఎస్,ఎంఎస్పీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ దాడి అత్యంత ఆందోళకరమైందని,దీని మీద దేశంలో ఆశించిన స్థాయిలో నిరసన వ్యక్తం కాలేదన్నారు. ఈఘటనపైకేంద్రప్రభుత్వం స్పందించి దాడి చేసినవారిని వెంటనేఅరెస్ట్‌చేయాలనికోరారు. అనంతరంబి కొత్తకోట తహసిల్దారుకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి బి.కొత్తకోటనాయకులు,సీనియర్‌జిల్లానాయకులుభవాని వెంకటేష్, మండల ఎంఎస్పి మండల ఇన్చార్జి చౌడప్ప,ఏవి రమణ, రాముడు, మాజీ మండల అధ్యక్షులు రఘు,ఎమ్మార్పీఎస్‌మండలఅధ్యక్షుడుహరి,మండలప్రెసిడెంట్ వేణు,ఎమ్మార్పీఎస్‌సీనియర్‌నాయకులుఅధ్యక్షులుడి.గంగులప్ప, నరసింహులు, రాముడు, వంశీ, రాజు, మోహన,సంతోష్, మొరోళ్లపల్లి శంకర,రామకృష్ణ పాల్గొన్నారు.

## దీపావళి బాణసంచా విక్రయానికి అనుమతులు తప్పనిసరి: ఎస్సై నరసింహారెడ్డి



**వీరబల్లి మేజర్‌న్యూస్ :** వీరబల్లి మండలం దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా,విక్రయం కోసం దుకాణదారులు తప్పనిసరిగా సంబంధిత శాఖల నుండిఅనుమతులు పొందాలని హెచ్చరించారు.అక్రమంగాఅనుమతులు లేకుండాబాణసంచావిక్రయం జరిపితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, భద్రతా ప్రమాణాలుతప్పనిసరిగాపాటించాలనిసూచించారు. బాణసంచా అమ్మకందారులు ముందుగానేఅనుమతులుపొందడంద్వారా ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చట్టబద్ధంగా విక్రయాలు జరపవచ్చని ఎస్సై నరసింహారెడ్డి తెలిపారు.

## క్లస్టర్ 9కి కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన లక్ష్మీపల్లి వెంకటరమణ



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండల క్లస్టర్ 9కి కన్వీనర్‌గా మాచి రెడ్డి గారి పల్లి గ్రామ పంచాయతీకి చెందిన లక్ష్మీ పల్లి వెంకట రమణను ఏకగ్రీవంగా రాజంపేట నియోజకవర్గం టిడిపి నాయకులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ పల్లి వెంకటరమణ( ఎల్వి రమణ ) మాట్లాడుతూ టిడిపిఅధిష్ఠాన నాయకులు, నియోజకవర్గ నాయకులు ప్రజలకు సేవ చేసేందుకు,మండలఅభివృద్ధికితోడ్పడేందుకు ఈ అవకాశాన్ని కల్పించడం నాకెంతో గర్వకారణంగా ఉందని ఉన్నారు. అలాగే ప్రజల అండతో దేవుని ఆశీస్సులతో మండలఅభివృద్ధికి,గ్రామఅభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## కొండేటి వారి నూతన గృహప్రవేశ మహోత్సవంలో బత్యాల

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం అనంత రాజుపేట శుక్రవారం కొండేటి మురళి నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొని గృహప్రవేశం చేస్తున్న వారి కుమారుడు కొండేటి సాయి శ్రీమతి శిరీష ని వారి కుటుంబసభ్యులను శాలువాతో సత్కరించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## మాలాధారణ భక్తులకు అన్నసంతర్పణ ప్రారంభం



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** అయ్యప్ప గోవింద మాలాధారణ భక్తులకు ప్రతి రోజు మధ్యాహ్నం మండల కేంద్రంలోని విరూపాక్ష చెన్నకేశవ శివఆలయం లో అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు గత కొన్ని సంవత్సరాలుగా దాతల సహాయంతో మాలాధారణ భక్తులకు మధ్యాహ్నం అన్నసంతర్పణ భిక్ష ఏర్పాటు చేస్తున్నారు అందులో భాగంగానే ఈ ఏడాది గురువారం నుండి భక్తులకు అన్న సంతర్పణ భిక్ష ఏర్పాటు చేశారు గురువారం తిరుమల మండలం షాపు నిర్వాహకులు రమేష్ కుటుంబ సభ్యులచే అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు కావున అయ్యప్ప గోవింద మాలాధారణ స్వాములు ప్రతిరోజు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించాలని గురు స్వాములు కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు హరికృష్ణ గురుస్వాములు ధనుంజయ రెడ్డి వెంకట్ నాగులు నిర్వాహకులు రెడ్డప్ప నాయుడు భగీరథరెడ్డి జెసిబి రాజా రెడ్డయ్య రాజు చంద్రమౌళి పలువురు భక్తులు పాల్గొన్నారు

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్"పై అవగాహనాత్మక గెస్ట్ లెక్చర్ కార్యక్రమం

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** అన్నమాచార్య విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నేషనల్‌సర్వీస్‌స్కీమ్‌సంయుక్త ఆధ్వర్యంలో "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" అనే అంశంపై ఒక ఆలోచనాత్మక గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్‌లో పీహెచ్డీ పొందిన అత్యంత పిన్న వయస్కుడైన చార్టర్డ్ అకౌంటెంట్ డా. సి.ఏ. అశోక్ కుమార్ ప్రధాన వక్తగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, "జీఎస్టీ కేవలం పన్ను విధానం మాత్రమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే సంస్కరణ. పౌరులు జీఎస్టీ విధానాన్ని అర్థం చేసుకొని సక్రమంగా



పాటిస్తే దేశ ఆర్థిక వృద్ధి వేగవంతమవుతుంది, పారదర్శకత పెరుగుతుంది, అవినీతి తగ్గుతుంది," అని అన్నారు. ఆయన భారతదేశంలో జీఎస్టీ పరిణామక్రమం, ఒకే పన్ను విధానం వల్ల వ్యాపార సౌలభ్యం పెరగడం, మరియు డిజిటల్ పన్ను విధానాల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు.అశోక్ కుమార్ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ , రివర్స్ ఛార్జ్ మెకానిజం , కాంపోజిషన్ స్కీమ్, డిజిటల్ ట్యాక్స్ ఫైలింగ్, స్టార్టప్‌లకు లభించే పన్ను ప్రయోజనాలు, మరియు పన్ను పొదుపు వ్యూహాలు వంటి ముఖ్య అంశాలను సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. జీఎస్టీ ద్వారా డిజిటల్ ఆర్థిక వ్యవస్థ బలపడటంతో పాటు, చిన్న వ్యాపారాలకు లభించే రాయితీలు దేశ ఆర్థిక సుస్థిరతకు దోహదం చేస్తున్నాయని చెప్పారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని జీఎస్టీ రిజిస్ట్రేషన్, పన్ను మినహాయింపులు, మరియు ఆన్‌లైన్‌రిటర్న్‌ఫైలింగ్‌ప్రక్రియపై ప్రశ్నలు అడగగా, ఆయన ప్రతి ప్రశ్నకు ఆచరణాత్మక సమాధానాలు



ఇచ్చి ఆర్థిక సాక్షరత పట్ల ఆసక్తి రేకెత్తించారు.ఈ కార్యక్రమానికి అన్నమాచార్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డా. ఈ. సాయి బాబా రెడ్డి, మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ) విభాగాధిపతి డా. టి. నవనీత, అలాగే విభాగ ఫ్యాకల్టీ సభ్యులు మరియు ఎంబీఏ విద్యార్థులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కార్మిక సమస్యలు ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుల దృష్టికి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** జిల్లాలోని కార్మిక సమస్యలపై అక్టోబర్ 17,18 తేదీల్లో పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో జరుగుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సమావేశాల్లో పాల్గొని అన్నమయ్య జిల్లాలోని కార్మిక సమస్యలపై ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకెళ్లిన ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్ సాంబశివ, జిల్లా ఉపాధ్యక్షుడు పోకూరు మురళి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని కార్మిక సమస్యలపై ప్రభుత్వ వైఫల్యాలపై ఎలాంటి నిరసనలు ఆందోళనలు చేపట్టాలన్న 24 మంటల ముందు పోలీసులఅనుమతితీసుకోవాలని కార్మికోద్యమాలపై




పెడుతున్న నిబంధనలు రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర హోంమంత్రి, డీజీపీ దృష్టికి ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు తీసుకు పోవాలని కోరారు.జిల్లాలో కార్మికుల పరిస్థితి మాత్రం దుర్భరంగా ఉందని ప్రభుత్వ రంగంలో కాంట్రాక్టు, ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు కనీస వేతనాలు, భద్రత లేని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు.పారిశుద్ధ్య, నిర్మాణ, కూలీ, అంగన్వాడీ, హెూమ్ గార్డ్, హాస్పిటల్, మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. జిల్లాలో మూతపడిన పరిశ్రమలు తెరిపించాలని, నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా ప్రయోజనాలు అందించాలనికార్మికులపైజరిగే నిర్లక్ష్య మరణాలపై నిర్వాహకులపైకఠిన చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్య కార్మికుల వయస్సు ఆధారంగా తొలగింపులను నిలిపివేయాలని రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో మాట్లాడి జిల్లాలో కార్మిక సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.

## ప్రధాని పర్యటనతో రాయలసీమ జిల్లాలకు ఒరిగిందేమి లేదు

- నరేంద్ర మోడీని పొగిడేందుకే పరిమితమైన కూటమి నేతలు
- వెనుకబడిన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి
- కాంగ్రెస్ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రాయలసీమ అభివృద్ధి చెందాలంటే విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలకు ఇస్తామన్న నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు.ఉపాధి,ఉద్యోగాల కల్పనలో పెద్దపీట వేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా ప్రత్యేక హెూదాతోనే రాయలసీమ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు.రాష్ట్ర విడిపోయి దశాబ్దకాలం పైబడిన కూడా ఇప్పటికీ విభజన హామీలు అమలు చేయడంలో ఎన్డీఏ ప్రభుత్వం మొండిచేయి చూపుతోందన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ వాటిని రాబట్టు కోవడంలో వైఫల్యం చెందిందని పేర్కొన్నారు.ప్రధాని పర్యటనతో రాయలసీమ ఒరిగిందేమిటని ప్రశ్నించారు. రాయలసీమ అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నామని ప్రకటించిన హామీలను స్వాగతిస్తు న్నామని అయితే,విభజన చట్టంలోని హామీలను అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు.జీఎస్టీ సేవింగ్స్ సామాన్యులకు అందే విధంగాఖచ్చితంగాఅమలుచేయాలన్నారు. ముఖ్యంగా రాయలసీమలో పేదరికం పోగొట్టి అభివృద్ధి జరగాలంటే సాగునీరు, ప్రాజెక్టులు పరిశ్రమలు, ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ముఖ్యంగా వైద్య సేవలనుపేదలకుఅందుబాటులో తీసుకురావడానికి మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించే విధంగా కేంద్రం సూచించాలన్నారు.

## గ్రామపంచాయతీ సొంత ఆదాయ వనరులపై శిక్షణా కార్యక్రమం



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలంలోనిగ్రామ పంచాయతీల సొంత ఆదాయ వనరుల (ఓఎస్ఆర్) నిర్వహణ మరియు మెరుగుదలపై ఒక ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండలం లోని అన్ని గ్రామ పంచాయతీల నుండి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్లు, సర్పంచ్లు హాజరయ్యారు.ఈ శిక్షణ శిబిరం యొక్క ప్రధాన లక్ష్యం, గ్రామ పంచాయతీల ఆర్థిక స్వయం సమృద్ధి కోసం సొంత ఆదాయ వనరులను ఎలా సమర్థవంతంగా వినియోగించుకోవాలో, వాటి నుండి ఆదాయాన్ని ఎలా పెంచుకోవాలో ఈ అధికారులకు తర్ఫీదు ఇవ్వడం. శిబిరంలో పంచాయతీ భూములు, షాపులు, మార్కెట్ల వంటి వనరుల నుండి రాబడిని పెంచే మార్గాలు, ఆదాయం వసూలు చేయడంలో సామర్థ్యాన్ని పెంచడం, డిజిటల్ పద్ధతులను ఉపయోగించి పారదర్శకతను నిర్ధారించడం వంటి అంశాల పైన వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాన శిక్షణ అధికారి "గ్రామ పంచా యతీల ఆర్థిక బలం వాటి సొంత ఆదాయంపై చాలా వరకు ఆధారపడి ఉంటుంది. ఈ శిక్షణ ద్వారా మీరందరూ మీ మీ గ్రామాలలో ఆదాయ వనరుల పరిపాలనలో కొత్త పద్ధతులను అమలు చేయగలరని మేము నమ్ముతున్నాము" అని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం యొక్క 'గ్రామ స్వరాజ్' 'డిజిటల్ ఇండియా' లక్ష్యాలను ముందుకుతీసుకెళ్లేదిశగాఇలాంటి శిక్షణా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించబడతాయని మండల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీధర్ రెడ్డి .ముత్తయ్య పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# మాజీ మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాదుపై ఆరోపణలు అవాస్తవం

■ భూకబ్జాలు,అవినీతి,అక్రమాలను తెలుగుదేశం పార్టీ సహించదు ■ టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అర్.జె.వెంకటేష్ స్పష్టం



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : మదనపల్లె మునిసిపల్ మాజీ చైర్మన్ కొడవలి శివప్రసాద్ పై సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలు అవాస్తవమని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.శుక్రవారం నిమన పల్లి సర్కిల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ మదనపల్లి జిల్లా ప్రకటన రాబోతున్న నేపథ్యంలో మదనపల్లి మరియు పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ మరియు పట్టా భూముల విలువ అమాంతం పెరిగిపోవడంతో ఖాళీగా ఉన్న భూములపై కబ్జాదారుల కన్ను పడిందన్నారు.మాజీ మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్ కు చిప్పిలి గ్రామ పరిధిలోని సురభి కాలనీ వద్ద 215/6 భూమి కలదన్నారు.అయితే పక్క భూమి యజమాని అయిన కోటకొండ మోహన్ మురళి అలియాస్ జిలేబి మోహన్ అనే వ్యక్తి కొడవలి శివప్రసాదుకు చెందిన భూమిని కొంతమేర ఆక్రమించాడన్నారు.దీనిని మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్డుకోగా తనపై దౌర్జన్యం చేసి చంపేస్తానంటూ బెదిరిస్తున్నాడని మోహన్ మురళి అటు పోలీసు లను ఇటు మీడియాను తప్పుదోవ పట్టించా డన్నారు.ఈ విషయంపై తెలుగుదేశం పార్టీ నాయకులు డీఎస్పీ మహేంద్రను కలువగా సదరు సర్వే నెంబరును పరిశీలించి వాస్తవాలను గుర్తించాలని రెవెన్యూ వారిని ఆదేశించారు.దీంతో పంచాయతీ సర్వేయర్ సదరు భూమిని సర్వే చేయగా జిలేబి మోహన్ అనే వ్యక్తి కొడవలి శివప్రసాద్ భూమిని కొంతమేర ఆక్రమించినట్లు నివేదికను డిఎస్పికి అందజేశారన్నారు.దీంతో తాలూకా పోలీసులు కోటకొండ మోహన్ మురళిపై కేసు నమోదు చేశారన్నారు.అయితే కొంతమంది సోషల్ మీడియాలో పదేపదే టిడిపికి చెందిన నాయకుడు కబ్జాలకు పాల్పడుతున్నాడని అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.వాస్తవానికి తెలుగుదేశం పార్టీ అవినీతి,అక్రమాలు, దౌర్జన్యాల ను సహించదన్నారు.సొంత పార్టీ వారినైనా నేరం రుజువైతే శిక్షించడం పార్టీ క్రమశిక్షణకు నిదర్శనమన్నారు.మదనపల్లి జిల్లా కాబోతోందని తెలియడంతో కొంతమంది గ్రూపులుగా ఏర్పడి మదనపల్లె పట్టణం మరియు పరిసర గ్రామాలలో చెరువులు,కుంటలు,ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి ప్లాట్లుగా విక్రయించి కోట్లాది రూపాయలు దండుకుంటున్నారన్నారు.మరికొందరు పట్టా భూములు,డీకేటి భూములకు తప్పుడు పత్రాలు సృష్టించి విక్రయిస్తున్నారని,దీంతో అసలైన లబ్ధిదా రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇటీవల బాధ్యతలు చేపట్టిన డి.ఎస్.పి మహేంద్ర శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక కృషి చేస్తున్నారని,ముఠాలను అరికట్టడంలో ఆయన క్రియాశీలకు పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఇదే తరహాలో రెవెన్యూ సిబ్బంది పనిచేసి ప్రభుత్వ భూములను ఆక్రమణల నుండి కాపాడాలన్నారు. ఇటీవలకొందరునేరాలను కులాలతో అంటగట్టడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రతి కులంలో నేరస్థుల ఉంటారని,నేరాన్ని నేరంగా పరిగణించాలే తప్ప కులాలకు ఆపాదించకూడదన్నారు.ఇప్పటికైనా తెలుగుదేశంపార్టీనాయకులపై సోషల్ మీడియాలో అసత్యప్రచారాలుచేయడం మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు,ప్రధానకార్యదర్శినరసింహారెడ్డి, జనార్దన్ రెడ్డి,చిన్నంరాజశేఖర్, శ్రీనివాసులు, నరసింహులు, పిల్లి రవి,శివకృష్ణ, వెంకటరమణ, వేణు గోపాల్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తిపై దాడి హేయం



**రాజంపేట మేజర్‌న్యూస్:** దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ గవాయ్ పై దాడి హేయమైన చర్య అని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వెలగచర్ల శివయ్య అన్నారు. న్యాయమూర్తిపై దాడిని ఖం డిస్తూ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎంఆర్పీఎస్ మరియు ఎం.ఎస్.పి ఆధ్వ ర్యంలో నల్ల జెండాలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వెలగచర్ల శివయ్య మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మం దకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పిఆధ్వర్యంలోరాష్ట్రవ్యాప్తంగామండల కార్యా లయాల వద్ద నిరసన తెలపడం జరుగుతోందని తెలిపారు. గవాయ్ పై దాడి న్యాయవ్యవస్థ పైనే దాడిగా గుర్తించాలని, అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నప్పటికీ దళితులు కావడం చేత దాడులు ఎదుర్కోవాల్సి వస్తోందని, దాడికి పాల్పడిన రాజేష్ కిషోర్ పై సుమోటోగా కేసు నమోదు చేసి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మందకృష్ణ పిలుపుమేరకు దాడిని ఖండిస్తూ ఈనెల 23వ తేదీన చలో అమరావతి కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని, అప్పటికీ దాడికి పాల్పడిన రాజేష్ కిషోర్ పై చర్యలు తీసుకోకపోతే మందకృష్ణ ఆదేశాల మేరకు తదుపరి కార్యాచరణ రూపొందించి పెద్ద ఎత్తున ఉద్యమాలుచేపట్టడం జరుగుతుందని హెచ్చరిం చారు. అనంతరం తహసిల్దార్ పీర్ మున్నీ కి వినతి



పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు మదనపల్లి పెంచలయ్య వడ్డెర, చేమూరి వెంకటేష్, ఎంఆర్పి ఎస్ మండల అధ్యక్షుడు బాలిపోగు సుబ్బయ్య, ఎం.ఎస్.పి మండల అధ్యక్షులు శ్రీహరి వడ్డెర, ఎం ఆర్ పి ఎస్ మండలఉపాధ్యక్షులు మాత నారాయణ, కార్యదర్శి కుంభగిరి ఈశ్వరయ్య, ఎంఎస్పి సీనియర్ నాయకులు శీను, సురేష్, ఓబిలి రమణ, రేవూరి శ్రీనివాసులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం కళాశాలలో క్వాంటం టెక్నాలజీపై అవగాహన సదస్సు




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపం లోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలోని బి.టెక్ విద్యార్థులకు శుక్రవారం క్వాంటం టెక్నాలజీ అండ్ అప్లికేషన్లపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ టి.వెంకట నాగజయుడు మాట్లా డుతూ రెండవ క్వాంటమ్ విప్లవం ప్రారంభమైన నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలు ఈ సాంకేతికతలను తమ పరిశోధన, పాఠ్య పద్ధతులు మరియు అభివృద్ధి కార్యక్రమాలలో కీలక పాత్ర అని తెలిపారు.అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి.గౌస్ బాషా మాట్లాడుతూ విద్యా సంస్థలు ఈ రంగంలో కీలకపాత్ర పోషిస్తు వాటి ముఖ్యమైన కార్యకలాపాలు ఇంకాక్వాంటమ్ సైన్స్ అండ్ఇంజినీరింగ్‌పైకొత్త డిగ్రీలు,ఇంటర్ డిసిప్లినరీ కోర్సులు ఉంటాయని తెలిపారు.డీన్ అక్రిడేషన్స్ బి.డి.వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ క్వాంటమ్ సాంకేతికతలుశాస్త్రం,కంప్యూటింగ్, కమ్యూనికేషన్ సైబర్ భద్రత రంగాల్లో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తున్నాయని తెలి పారు.ఈసీఈ హెచ్ఓడీ సురేష్ బాబు మాట్లాడుతూ క్వాంటమ్ టెక్నాలజీలు భవిష్యత్తే కాదు,అవి ప్రస్తుతం వేగంగా వాస్తవం అవుతున్నాయి.దీనిలో విద్యా రంగం కీలకమైన పాత్ర పోషించాలి.క్వాంటమ్ యుగానికి విద్యార్థు లను సిద్ధం చేయడం మా ప్రధాన విద్యా లక్ష్యమని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూపరిశోధన ఆవిష్కరణలు క్వాంటమ్ అల్గోరిథమ్స్, ఎర్రర్ కారెక్షన్, నెట్‌వర్కింగ్ వంటి అంశాల్లో అగ్రశ్రేణి పరిశోధనలు ఇంకా గూగుల్,ఐబీఎం వంటి సంస్థలతో భాగస్వామ్యాలు జరుగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎన్.నాగేంద్రటి.హుసేనికోఆర్డినేటర్లుగా వ్యవ హరి ంచి,కార్యక్రమాన్నిపూర్తిచేశారు.ఈ కార్యక్రమం లో టి.వెంకటనాగజయుడు,టి.ప్రిన్సిపాల్‌డాక్టర్ డి. రమణా రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎస్.గౌస్ బాషా,డీన్స్ విభాగాధిపతులు,కో–ఆర్డినేటర్స్ ఎన్. నాగేంద్ర,టి.హుసేని,అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యుత్ కాంట్రాక్ట్ కార్మిక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ.




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఏపీ పవర్ జేఏసీ సమ్మెకు దిగితే అండగా మేము సిద్ధమే అని అ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని ప్రైవేటీకరణ ఆపాలని, డిమాండ్ చేస్తూ శుక్రవారం రాజంపేట డిఈ ఆఫీస్ వద్ద, పెద్ద ఎత్తున విద్యుత్తు రెగ్యులర్ కాంట్రాక్ట్ కార్మికులు, స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేల్ రవికుమార్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ యూనియన్ రాష్ట్ర నాయకులు కనపర్తి కిరణ్ జిల్లా అధ్యక్షులు శ్రీహరి మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ దానికి ఉన్న అడ్డం కులు ఏమిటి నేరుగా వేతనాలు చెల్లించడం వల్ల సంస్థకు 192 కోట్లు మిగులుతాయని అన్నారు.వేతన వ్యత్యాసాలను సవరించవచ్చు పీస్ రెట్ వర్కర్లకు కనీస వేతనం చెల్లించవచ్చు సంస్థకు కూడా ప్రయోజనమే .వాటికున్న అడ్డంకు లేంటి అని ప్రభుత్వం యాజమాన్యం చెప్పాలని ప్రశ్నిం చారు.సంస్థలో విలీనం వల్ల కార్మికులు లెక్క కట్టి దీనివల్ల సంస్థకు లాభం అంటుంటే నష్టం వచ్చే పనుల వైపు యాజమాన్యం, ప్రభుత్వాలు ఎందుకు మొగ్గు చూపుతున్నాయి. గ్రేడ్.2 జ్లింలుకు యాప్సిబ్ సర్వీస్ రెగ్యులేషన్స్ వర్తింప చేయడానికి వచ్చే ఇబ్బందులు ఏంటీ 1,2,99 తర్వాత జాయిన్ అయిన కార్మిక ఉద్యోగుల పాత పెన్షన్ కోసం కమిటీ వేశారు. అదిగో వచ్చే ఇదిగో ఇచ్చే అంటూ 20 సంవత్సరాలు తరువాత మీకు రాదు అన్నారు. చట్టాలు మార్చామన్నారు. నిన్న మొన్న ఎంపికైన కోట్ల కు పడగలెత్తిన ఎమ్మెల్యేలు ఎంపీలకు కూడా రెండు మూడు పెన్షన్లు ఎలా ఇస్తుందన్నారు చట్టాలు మా కోసం చేస్తున్నారా అన్ని పార్టీల ప్రభుత్వ పెద్దలకు అనుకూ లంగా చట్టాలు మారుతున్నప్పుడు, కార్మిక వర్గం కోసం కోసం చట్టాలు మార్చ ండి.పెన్షన్ బిక్ష కాదు అది కార్మిక ఉద్యోగుల హక్కు సంస్కరణల పేరుతో ఇష్టానుసారం జ్లిం గ్రేడ్ 2 లని, డేటా ఎంట్రీ ఆపరేటర్లని రకరకాల పేర్లు రకరకాల స్కేలుల్లో యాజమాన్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే ప్రైవేటీకరణలో భాగంగా జరుగుతున్నాయని, గత ప్రభుత్వ విధానాన్ని ప్రస్తుత ప్రభు త్వము అమలు చేస్తుందని కార్మిక, ఉద్యోగులందరూ గ్రహిం చాలన్నారు, కార్మిక ఉద్యోగుల పొట్టగొట్టే విద్యుత్ సంస్థను ప్రైవేటు వారికి కట్టబెట్టే 9,10,25 న కేంద్రం ఇచ్చిన విద్యుత్ అమెండ్మెంట్ బిల్లును వ్యతిరేకించాల న్నారు.సంస్థను ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్లడానికి సృష్టించిన కాంట్రాక్ట్ వర్కర్ జ్లిం గ్రేడ్ 2, పీస్ రెట్ వర్కర్ల ప్రయోజనాల కోసం అందరికీ పాత పెన్షన్ వర్తింపజేయాలని స్ట్రగుల్ కమిటీ నాయకులు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చిన12 గంటల పని విధానం రద్దు కోసం కార్మిక వ్యతిరేక చట్టాలరద్దుకోసంపోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు పంది కాళ్ళ మణి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, ఎరుకల రెడ్డి, వి. సుబ్రహ్మణ్యం, రమేషు,సిహెచ్‌నారాయణ, చంద్రరాజు,ఆనంద్,బాలకృష్ణ,సురేంద్ర, సుధాకర్, కులయప్ప, సుబ్రహ్మణ్యం, చైతన్య, నాగ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జి ఎస్టీ అమలు చేయాలి

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ల్యాబ్‌లలో సూపర్ జి ఎస్టీని అమలు చేయాలని హెల్త్ సూపర్వైజర్ సదా శివరెడ్డి, ఏఎన్ఎంలు నీలిమ, అంజనమ్మలు నిర్వాహకులకు సూచించారు. గురువారం మండల కేంద్రమైన సుండుపల్లెలోని తిరుమల, రియా, మురళి ల్యాబ్‌లలో సూపర్ జి ఎస్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గతంలో అమల్లో ఉన్న జి ఎస్టీతో పోలిస్తే సూపర్ జి ఎస్టీ విధానం మార్పు లను వివరించారు. ల్యాబ్‌లకు వచ్చే ప్రజలకు కూడా దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్

## ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**రాయచోటి,మేజర్‌న్యూస్ :** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్ ను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మరియు టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డిలు శుక్రవారం సాయంత్రం రాయచోటిలోని జూనియర్ కళాశాల గ్రౌండ్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై ఏర్పాటు చేసిన షాపింగ్ స్టాళ్లు ఫుడ్ కోర్టులను సందర్శించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నెలరోజుల పాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిందని పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వం 8,000 కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోతున్నప్పటికీ ప్రజల సంక్షేమం దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అంగీకరించిందన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో వాణిజ్య పన్నుల శాఖ డిఆర్డిఏ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్ ను ప్రజలందరూ సందర్శించి జీఎస్టీ తగ్గింపు వల్ల చేకూరుతున్న లబ్ధిపై అవగాహన పెంచుకొని వస్తువుల మరియు సేవల వినియోగాన్ని పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ప్రజలందరూ అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్ కు విచ్చేసి జిఎస్టి తగ్గింపు పై అవగాహన పెంచుకొని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందించే లబ్ధిని వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో నాలుగు వారాలపాటు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని నేటి నుండి మూడు రోజులపాటు అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్ కు జిల్లా ప్రజలందరూ విచ్చేసి అన్ని కార్యక్రమాలలో పాల్గొనవలసిందిగా కోరారు. అనంతరం జిల్లాలోని వివిధ పాఠశాలలవిద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు షాపింగ్ ఫెస్టివల్ కు వచ్చిన ప్రజలను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఆర్డీవోశ్రీనివాస్,పిడి డిఆర్డిఏ సత్యనారాయణ, రాయచోటి తాసిల్దార్ నరసింహా కుమార్, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు, టూరిజం శాఖ అధికారి నాగభూషణం, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం..

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :**
ములకలచెరువు మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల నుద్దేశించి సిడిపిఓ మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో రాణించేందుకు పట్టుదలతో కృషి చేయాలని సిడిపిఓ భాగ్యమ్మ తెలిపారు. ప్రతి ఏడాది జనవరి 24వ తేదీన జాతీయ బాలికల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈదినోత్సవాన్నికేంద్ర ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందన్నారు. బాలికల పట్ల వున్న అసమానత, వివక్షతలను తొలగించడం,వారికిసమానహక్కులు కల్పించడం, బాలికలకు ప్రభుత్వం రక్షణ కల్పించడం, విద్య ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో పథకాల అమలు చేయడం జరిగిం దన్నారు. సుకన్యయోజనబాలికసమృద్ధి పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రవే శపెట్టిన పథకాలు బాలికలకుఎంతో ఉపయో గకరంగా ఉన్నాయన్నారు. బాలిక అంటే కేవలం కుటుంబ గౌరవమే కాదు దేశ భవిష్యత్తు కూడా, బాలికలు చదివితే దేశం ఎదుగుతుంది సమాజం సంతోషంగా ఉంటుందని,బాలికను సమానంగా దేశాన్ని శక్తివంతం



చేయడ మేనని తెలిపారు. బాలికలు ఉన్నత చదువులు చదివి కుటుంబానికి దేశానికి గర్వకారణంగా నిలవాలనితెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు ప్రభా వతమ్మ, మౌలాంబి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** పాత చిట్వేలి కోటలో వెలసిన భద్రకాళి సమేత వీరభద్రస్వామి,ఆలయంలోశుక్రవారం, అమ్మ వారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మృత్యు ంజయ స్వామి, అమ్మ వారికి ప్రత్యేక కైంకర్యాలు నిర్వహి ంచారు. శాంతి మూర్తిగా అమ్మ వారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఆలయానికి విచ్చేసిన మహిళల చేత కుంకుమార్చన నిర్వహించి స్వయంగా మహిళలు చేసే విధంగా ఏర్పాటు చేశారు. ఈఆలయంలోవిశేషంగాఅమావాస్యపర్వదినాలలో అమ్మవారికి హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ నిర్వహకులు తెలియజేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగాన్ని అందజేశారు.

# విద్యార్థులలో శాస్త్రీయ పోకడలపై అవగాహన పెంచడానికే సైన్స్ సెమినార్లు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :**
విద్యార్థులలో శాస్త్రీయ పోకడలపై అవగాహన పెంపొందించడానికి సైన్స్ సెమినార్లు ఉపయోగపడతాయని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి నాగయ్య పేర్కొన్నారు. రాయచోటి పట్టణంలోని డైట్ కళాశాలలో శుక్రవారం జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉప విద్యాశాఖ అధికారి నాగయ్య మాట్లాడుతూ సెమినార్ల వలన శాస్త్రీయ భావనలను అర్థం చేసుకొని, వాటిని అన్వయించే సామర్థ్యం విద్యార్థులలో పెంపొందుతుందనిఅన్నారు. సెమినార్ ఇతివృత్తమైన క్వాంటం యుగం ప్రారంభం బలాలు,బలహీ నతలు అను ఆధునిక అంశంపై విద్యార్థులు చక్కగా అవగాహన చేసుకుని సెమినార్లో వివరించారని అన్నారు. సెమినార్లు విద్యార్థులలో విమర్శనాత్మక ఆలోచనలను, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందిస్తాయన్నారు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం మరియు భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఆదేశాలతో జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించామ న్నారు. జిల్లాలోని వివిధ పాఠశాలలనుండిపాల్గొన్నవిద్యార్థులను ప్రజెంటేషన్, వైవా, ఆప్టిట్యూడ్ టెస్ట్ ద్వారా పరీక్షించి రాష్ట్రస్థాయికి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. సంబేపల్లి మోడల్ స్కూల్ కు చెందిన బొజ్జ శ్రీ విశ్వానంద రెడ్డి మొదటి స్థానంలోనూ, వాల్మీకిపురం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని షాహిన్ తాజ్



ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక య్యారని ఆయన తెలిపారు. వీరు శనివారం విజయవాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి సెమినార్లో పాల్గొంటారన్నారు. ఇంజనీరింగ్‌కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు కరుణాకర్ రెడ్డయ్యలు న్యాయ నిర్ణీతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరాజు, డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దిలీప్ కుమార్, ఆప్ కాస్ట్ కోఆర్డినేటర్ రవిశంకర్ రెడ్డి, ఎన్జిసి కోఆర్డినేటర్ శివలక్ష్మి, రిసోర్స్ పర్సన్స్ రంజిత్, హేమంత్ కుమార్, గైడ్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాబ్ కార్డ్ ఉన్న ప్రతి కుటుంబం ఈ కేవైసీ తప్పనిసరి చేయించుకోవాలి

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబు కార్డు ఉన్న ప్రతి కుటుంబం ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని సంబేపల్లిఏపీవో రెడ్డి జవహర్ తెలిపారు శుక్రవారం రెడ్డి వారి పల్లి గ్రామం కొత్త పల్లెలో ఈ కేవైసీ కార్యక్రమంలోపాల్గొన్నారు. ఉపాధి హామీ పథకం. శ్రామికులందరూ తమ జాబ్ కార్డులో అందరి పేర్లను తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు ఒకవేళ ఈ కేవైసీచేయించుకోకపోతే మీ జాబ్ కార్డు చెల్లుబాటు కాదని , ఉపాధి హామీ పని కల్పించడం వీలుకాదు అన్నారు జాబు కార్డు ఉండి స్వగ్రామంలో లేనప్పటికీ గ్రామం యొక్క ఫీల్డ్ అసిస్టెంట్ వద్దకు వచ్చిఈ కేవైసీ త్వరగా చేయించుకోవాలన్నారు ఇది కేంద్ర ప్రభుత్వంఉపాధిహామీలోప్రవేశపెట్టినపథకం అన్నారు. ఉపాధిలో అక్రమాలకు చోటు లేకుండా ఈ పద్ధతి ద్వారా పనులు కల్పించడం జరుగుతుందన్నారు.



# సిజెఐ గవాయ్‌పై దాడిని ఖండిస్తూ నిరసన

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు తాసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు సిజెఐ గవాయ్ పై దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ములకలచెరువు తాసిల్దార్ ప్రదీప్ కుమార్‌కువినతి పత్రాన్ని అందజేశారు. అత్యున్నత న్యాయస్థానం న్యాయమూర్తి పై ఈనెల 6వ తేదీ జరిగిన దాడిని ఖండిస్తూ మహా జననేత, పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తంబళ్లపల్లె నియోజకవర్గ అధ్య క్షులు ప్రతాప్ కుమార్‌మాదిగ,నియోజకవర్గం ఇంచార్జ్ తిరుపాల్ మాదిగఆధ్వర్యంలోఎమ్మార్పీఎస్‌మండల అధ్యక్షుడు మల్లికార్జున, ఎంఎస్పి మండల అధ్యక్షుడు విజయ్




కుమార్ అధ్య క్షతన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలతో దళితుడైన జస్టిస్ గవాయిపై దాడి చేసిన రాకేష్ కిషోర్ ను వెంటనే అదుపులోకి తీసుకొని అరెస్టు చేయాలని నినాదాలు చేశారు. ఈనిరసన కార్యక్రమంలో తుడుము శ్రీరా ములు,బోనాసి కృష్ణప్ప, తోపు రమణ, నారాయణ, ఎండపల్లి భాస్కర్, పెద్ద ఆంజనేయులు,తుడుముహరిబాబు, నరసింహులు, బాలినేని రవీంద్ర, శ్రీనివాసులు, శంకర, అశోక్, జగదీష్,హరినాథ్, అంజి తదితరులు పాల్గొన్నారు.